VARTHA PRABHA 8-5-25-min-4
08 May 2025

వార్తాప్రభ

# భవిష్యత్తులో డ్రోన్ టెక్నాలజీ సెంటర్ గా ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల

## కళాశాల చైర్మన్, చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య



**ఇబ్రహీంపట్నం,మే 07(వార్తా ప్రభ ప్రతినిధి):** రాబోయే భవిష్యత్తులో అందరికీ అందుబాటులో ఉండే విధంగా డ్రోన్ టెక్నాలజీ సెంటర్ గా ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల ను తీర్చిదిద్దుతామని తెలిపారు కళాశాల చైర్మన్ మరియు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య.స్థానిక ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో డ్రోన్ టెక్నాలజీ పై వర్క్ షాప్ నిర్వహించారు. వారం రోజులగా జరుగుతున్న వర్క్ షాప్ బుధవారం నాడు ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ మరియు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, సెక్రటరీ డాక్టర్ మద్దులూరు మహేంద్ర నాథ్, కోశాధికారి మద్దూలూరి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సదస్సులో విద్యార్థులు ప్రస్తుతం డ్రోన్ ఎలా ఉపయోగపడుతుంది, సాంకేతికత ద్వారా ప్రజలకు ఎలా మంచి జరుగుతుంది, ఎలాంటి సందర్భంలో డ్రోన్ వినియోగించాలి అనే అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో కళాశాల డ్రోన్ టెక్నాలజీ కి సెంటర్ గా తీర్చిదిద్దుతామని, రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉండి,దానికి అనుగుణంగా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు చేసే డ్రోన్ సోలో ఈసారి కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రత్యేకత చూపించాలని అన్నారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన ఇలాంటి సదస్సులు నిర్వహిస్తున్న కళాశాల అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. డాక్టర్ మహేంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించడంలో కళాశాల ఎప్పుడు ముందుంటుందని, దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చివరగా డ్రోన్స్ షో అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, అధ్యాపకులు డాక్టర్ నరేష్, డాక్టర్ వి మురళీకృష్ణ,కే గురుకిషన్, ఇతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.